


# నవభూమి

## నల్లగొండ


అనుబంధం

22 ఫిబ్రవరి,2025 శనివారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


### ధార్ గ్యాంగ్

# లీడర్ అరెస్ట్




**నీలగిరి, నవభూమి :** కరుడు గట్టిన దొంగల ముఠా నాయకుడు, దేశవ్యాప్తంగా ఎన్నో నేరాలకు పాల్పడిన ధార్ గ్యాంగ్ లీడర్‌ను నల్లగొండ జిల్లా పోలీసులు పట్టుకున్నారు. ఎస్పీ శరత్‌చంద్ర పవార్ గురువారం తన కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 9న నెల్లూరుకు చెందిన బోయిన వెంకటేశ్వర్లు మౌరిటెక్ సంస్థ యాజమాని దామోదర్‌రెడ్డి స్థలం అమ్మగా వచ్చిన డబ్బు రూ. 25లక్షలు తీసుకుని చెన్నై నుంచి హైదరాబాద్‌కు ప్రైవేట్ ట్రావెల్స్‌లో బయల్దేరాడు. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లిలోని పూజిత హెూటల్ వద్దకు రాగానే టిఫిన్ కోసం బస్సు ఆపారు. వెంకటేశ్వర్లు మూత్ర విసర్జన కోసం బస్సు దిగగా, బస్సులో ఉన్న 25లక్షల బ్యాగును గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు జిల్లా పోలీస్ యంత్రాంగం దర్యాప్తు మొదలు పెట్టింది. ఇందుకోసం నాలుగు సీసీఎస్ బృందాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా కొందరు వ్యక్తులు బ్యాగ్ తీసుకుని కారులో వెళ్లడం గుర్తించారు. ఆ వ్యక్తులను పాత నేరస్తులతో పోల్చి చూడగా.. మధ్యప్రదేశ్ రాష్ట్రం మన్వర్ తాలుకా కేద్వా జాగీర్‌లోని రాళ్లమండల్‌కు చెందిన ధార్ గ్యాంగ్‌గా తేలింది. ఆ ముఠా నాయకుడు మహ్మద్ అస్రఫ్ ఖాన్ ముల్తా నీ షేక్, లైబ్ ఖాన్, అక్రమ్‌ఖాన్, మహబూబ్‌ఖాన్‌ను చోరీ చేసినట్లు గుర్తించారు. దాంతో మధ్యప్రదేశ్‌కు వెళ్లి అక్కడి పోలీసుల సహకారంతో ధార్ గ్యాంగ్ ఇండ్లపై దాడులు చేశారు. నిందితులు ముగ్గురు పరారు గానీ, ప్రధాన నిందితుడిగా మహ్మద్ అస్రఫ్ ఖాన్‌ను పట్టుకున్నారు. అతడి ఇంట్లో నగదును స్వాధీనం చేసుకున్నారు. నార్కట్‌పల్లిలో దొంగిలించిన మొత్తం నగదుతోపాటు నిందితులు చోరీ చేసిన కర్నాటకకు చెందిన కారును కూడా స్వాధీనం చేసుకున్నారు. కేసును ప్రతిష్టత్మకంగా తీసుకుని ఛేదించిన సీసీఎస్ పోలీసులను ఎస్పీ అభినందించారు. సమావేశలో డీఎస్పీ శివరాంరెడ్డి, సీఐ నాగరాజు. నార్కట్‌పల్లి ఎస్ఐ క్రాంతికుమార్, సీసీఎస్ ఎస్ఐ శివకుమార్ పాల్గొన్నారు.

## రెండో విడత దళిత బంధు ఇవ్వాల్సిందే

**నల్లగొండ నవభూమి :** దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో రెండో విడుత దళిత బంధు అందని బాధితులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిశారు. నల్లగొండ మాజీ కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి గురువారం హైదరాబాద్‌లోని ఆమె నివాసానికి వెళ్లి గోడు వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దళితులకు తీవ్ర ద్రోహం చేస్తున్నదన్నారు. ఎన్నికల ముందు కోడ్‌తో ఆగిపోయిన దళిత బంధు లబ్ధిదారులందరికీ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రొసీడింగ్‌లు ఇచ్చిందని, లబ్ధిదారులందరూ బ్యాంకు ఖాతాలు కూడా ఓపెన్ చేశారని, ఇందుకు సంబంధించి నిధులు కూడా కేసీఆర్ ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తుచేశారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం లబ్ధిదారులపై కక్ష కట్టి నిధుల విడుదలకు ఆటంకం కల్పించడం అన్యాయమన్నారు. ఆ రోజు గ్రౌండింగ్ పూర్తయిన వారందరికీ ఇప్పటికైనా నిధులు విడుదల చేసి చిత్తశుద్ధి చాటుకోవాలని హితవు పలికారు. లేనిపక్షంలో ఎటువంటి పోరాటానికైనా సిద్ధమని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ దళిత బంధు ఇవ్వకుండా మోసం చేస్తున్న ప్రభుత్వానికి దళితులు తగిన రీతితో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో నల్లగొండ నియోజకవర్గం నుంచి దళిత బంధు సాధన సమితి కమిటీ కన్వీనర్ లక్ష్మయ్య, కో కన్వీనర్ బడుపుల శంకర్, లింగయ్య, మర్రి రేణుక, రూపని రవి, రాంబాబు, యాదయ్య, నాగయ్య, ఏడుకొండలు, కృష్ణయ్య, నాగర్జున, వెంకన్న, జానీ, పిచ్చయ్య పాల్గొన్నారు.



### సర్వం సిద్ధంగా ఉన్నా

# ప్రారంభానికి పరేషాన్

**యాదాద్రి నవభూమి** నందనం నీరా ప్లాంట్‌పై నిర్లక్ష్యం గీతకార్మికుల సంక్షేమం కోసం భువనగిరి మండలంలోని నందనం గ్రామం లో నీరా ప్లాంట్ ఏర్పాటు చేయాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం సంకల్పించింది. గీత కార్మికులకు ఆసరాగా నిలువడంతోపాటు ప్రజలకు నీరా అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. ఆ మేరకు నందనంలో నాలుగు ఎకరాల్లో భవనం నిర్మించేందుకు రూ. 8కోట్లు విడుదల చేసింది. 2022 జూలై 29న అప్పటి మంత్రి ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, నాటి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నీరా కేంద్రం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గతేడాదే భవన నిరాణాలు పనులన్నీ పూర్తయ్యాయి. నీరా నిల్వకు అవసరమైన వివిధ రకాల యంత్రాలను కూడా అమర్చారు. అన్నీ రెడీగా ఉన్నా ప్రస్తుతం కేంద్రాన్ని ప్రారంభించకుండా తాళం వేయడంతో నిరుపయోగంగా మారింది. శిల్పారామం ప్రారంభం ఎప్పుడో..? యాదగిరిగుట్ట ప్రధానాలయం పునర్నిర్మాణంలో భాగంగా వైటీడీఏ నిధులతో ఎకరన్నరంలో రాయగిరిలో మినీ శిల్పారాయం ఏర్పాటు చేశారు. స్వాగత తోరణం, పిల్లలు ఆడుకునేందుకు, పెద్దలు సేద తీరేందుకు మైదానం సిద్ధం చేశారు. రాత్రివేళల్లో పరిసరాలన్నీ జిగేల్ అనిపించేలా తీర్చిదిద్దారు. శిల్ప, హస్తకళా వైభవం ఉట్టిపడే విధంగా రాయగిరి చెరువుకు సొబగులు అద్దారు. పనులన్నీ పూర్తయినా కాంగ్రెస్ సరారులో మినీ శిల్పారామం ప్రారంభానికి నోచడం లేదు. దాంతో శిల్పారామంలో ఏర్పాటుచేసిన ఆట వస్తువులు, ఫుడ్ కోర్టులు నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుతున్నాయి. అంబేదర్ భవనం ఊసేలేదు జిల్లా కేంద్రంలో అంబేదర్ భవనం నిర్మించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగన్నగూడెం రస్తా సమీపంలో గల సర్వే నంబర్ 629లో 900 గజాల స్థలం కేటాయించింది. 2017 డిసెంబర్ రెండున భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ క్రమంలో నిర్మాణానికి స్థలం సరిపోదని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి దృష్టికి కమిటీ సభ్యులు తీసుకెళ్లగా ఆయన చొరవతో కలెక్టర్ అదే సర్వేనంబర్‌లో అదనంగా 1,810 గజాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించారు. పనులు ప్రారంభించారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో చిన్న చిన్న సమావేశాల కోసం ఓపెన్ హాల్, జీ ప్లస్‌లో అంబేదర్ ఆడిటోరియం, నిరుద్యోగులు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవడానికి వీలుగా స్టడీ సరిల్, గ్రంథాలయం, ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. భవన నిర్మాణ పనులు ఎప్పుడో తుది దశకు చేరుకున్నాయి. కానీ ప్రారంభానికి మాత్రం నోచడం లేదు. సమీకృత మారెట్‌దీ అదే పరిస్థితి..కూరగాయలు, పండ్లు, మాంసం ఉత్పత్తులు పట్టణ ప్రజలకు ఒకేచోట అందుబాటులో ఉండేలా భువనగిరిలో నిర్మించిన సమీకృత మారెట్ పనులు తుది దశలో నిలిచిపోయాయి. మారెట్లో 192 స్టాళ్లు నిర్మించారు. నాన్‌వెజ్‌కు 48, వెజ్‌కు 102, పండ్లు, పూల విక్రయాలకు 20, ఇతర వస్తువుల విక్రయానికి 13 స్టాళ్లు నిర్మించారు. రంగులు వేయడం, సెట్టర్లు బిగించడం పూర్తయ్యింది. సిమెంట్ కాంక్రీట్ (సీసీ), విద్యుత్ పనులు మాత్రమే మిగిలి ఉన్నాయి. కాంగ్రెస్ సర్కారులో ఏడాది కాలంగా పైసా విడుదల కాకపోవడంతో ఇప్పటికే పూర్తయిన నిర్మాణాలు అలంకారప్రాయంగా మారాయి. ప్రభుత్వం స్పందించి ఈ నిర్మాణాలు అన్నింటినీ అందుబాటులోకి తేవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# మృతుడి కుటుంబానికి పలువురు ఆర్థిక సహాయం

### మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న దాతలు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ఫిబ్రవరి 21** భూదాన్ పోచంపల్లి మండలంలోని ఇంద్రియాల గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతూ యువకుడు ఆశ పోగు నరసింహ బుధవారం చికిత్స పొందుతూ మరణించగా. వారి కుటుంబాన్ని మాజీ సర్పంచ్ బండి కృష్ణ, దిరావత్ వెంకటేష్ నాయకులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం బండి కృష్ణ 5000 రూపాయలు, ధరావత్ వెంకటేష్ 10000 రూపాయలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. వీరితోపాటు మాజీ వార్డు మెంబర్ రవి నాయక్, సంతోష్, పరమేష్, మహిపాల్ ,మహేందర్, భూపాల్ ,లక్ష్మణ్, ఇస్లావత్, అర్జున్ ,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# వానరానికి దశదినకర్మ నిర్వహించిన గ్రామస్తులు

**కోదాడ ఫిబ్రవరి 21(నవభూమి ప్రతినిధి)** మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో వానరానికి దశదినకర్మ కార్యక్రమం గ్రామస్తులు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మాధవరపు శ్రీను ఇంటికి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో వానరం వచ్చింది. దీంతో వానరాన్ని చూసి చెలించిన శ్రీను వానరానికి వెటర్నరీ వైద్యులను పిలిపించి వైద్యం చేయించాడు. చికిత్స పొందుతూ 3వ రోజు వానరం చనిపోయింది. గ్రామస్తులు అందరూ కలిసి మనుషులకు ఏ విధంగా అయితే కర్మ ఖాండలు చేస్తారో అదేవిధంగా వానరానికి కూడా చేశారు. ఈ రోజు దిన కార్యక్రమం లో భాగంగా గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, రామకృష్ణారెడ్డి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.





# పశుసంవర్ధక జెడిగా బాధ్యతలు చేపట్టిన రమేష్

### సన్మానించిన టిఎన్జివిఎ



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 21:-** నల్లగొండ జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ గా డాక్టర్ జివి.రమేష్ బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు. ఆయన డిప్యూటీ డైరెక్టర్ గా నాగర్ కర్నూలు జిల్లాలో పనిచేస్తూ జాయింట్ డైరెక్టర్ గా పదోన్నతిపై నల్లగొండ జిల్లాకు వచ్చారు. సంయుక్త సంచాలకులుగా విధుల్లో చేరిన సందర్భంగా తెలంగాణ వెటర్నరీ అసిస్టెంట్ల(టిఎన్జివిఎ) నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి.అజీముద్దీన్, ఏంఏ.జానీపాష, సుజాత నాగరాజు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 21:-** మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు లిటిల్ ఫ్లవర్ స్కూలులో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గవర్నర్ గా విఘ్నేశ్వరి ముఖ్యమంత్రిగా వేణు, ఉపముఖ్య మంత్రులుగా కమల సుసన్న, హిమబిందు, కలెక్టర్ గా తేజశ్రీ, విద్యాశాఖ మంత్రి గా సంజయ్ కుమార్, ఎంపీగా ఇందు, ఎమ్మెల్యేగా శివ సాయి, ప్రధానోపాధ్యాయులుగా యశ్వంత్, ఎంఈఓగా త్రివేణి, డీఈవోగా మనిషా వివిధ పాత్రలను పోషించారు. విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి లావూరి బాలు, ఉపాధ్యాయులు వెంకటయ్య, శేఖర్ రెడ్డి, సైదయ్య, మహేశ్వర్, విజయ, శ్రీశైలం సైదయ్య, రాము, వెంకటరత్నం, పుష్ప అభినందించారు.

ఆరు నెలలకే జన్మనిచ్చిన తల్లి

# పాప ఎదుగుదల, ఆరోగ్యానికి వైద్యమందించిన వైద్యులు

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 21:-** సాధారణంగా 9 నెలల తర్వాతనే గర్భిణీలు ప్రసవిస్తారు. కాని ఓ గర్భిణి ఆరు నెలలకే జన్మనిచ్చిన పాపను బ్రతికించేందుకు వైద్యులు కంటికి రెప్పలా కాపాడి ఆరోగ్యంగా తీర్చి దిద్దిన్న అరుదైన సంఘటన మిర్యాలగూడ జ్యోతి హాస్పిటల్ చోటు జరిగింది. ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ జీవనజ్యోతి రామారావు శుక్రవారం సాయంత్రం ఆసుపత్రిలో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నల్లగొండ మండలం చల్లాపూర్ గ్రామానికి చెందిన రమ్య అశోక్ ఆరు నెలలకే డిసెంబర్ 12, 2024న సాధారణ ప్రసవంలో పాపను జన్మనిచ్చారు. పరిపూర్ణ అవయాలతో పుట్టిన పాప సుమారు 850 గ్రాములు మాత్రమే ఉందని తెలిపారు. డాక్టర్ అమూల్య, పిల్లల డాక్టర్ వేణుగోపాల్ రావు, డాక్టర్ రమేష్ ల పర్యవేక్షణలో ఇంకూబేటర్లో సుమారు 69 రోజులు వైద్య సేవలు అందించారని ఆమె తెలిపారు. తల్లి పాలు లేవని, ఒకొక్క చుక్క ప్రత్యేక పౌడర్ పాలు అందించి పాప బరువు 1.4కిలోలకు పెంచారని తెలిపారు. దీంతో పాప సాధారణ స్థితికి చేరుకున్నదన్నారు. తల్లిదండ్రుల సహకారంతో డాక్టర్లు ఛాలెంజ్ గా తీసుకుని 9 నెలలకు ముందే 6 నెలలకు పుట్టిన పాపను ఆరోగ్యంగా ఉండేలా శాయశక్తులా ఎదుగుదలకు వైద్యం, పాలు అందించారని ఆమె తెలిపారు. అంతా ఆరోగ్యశ్రీ పథకం కిందనే జరిగిందని, అదే నగరంలో జరిగితే 15 నుండి 20 లక్షల రూపాయల వరకు ఖర్చు అయ్యేదని ఆమె అన్నారు. పాప ప్రాణాలు కాపాడుతూ పాప ఎదుగుదలకు నిరంతరం శ్రమించి వైద్యం అందించిన డాక్టర్లను ఆమె అభినందించారు. సమావేశంలో సిబ్బంది దేగ విటీ, నర్సులున్నారు.



# వాహనాలను ఢీకొట్టి రిటైర్డ్ అధికారి మృత్యు శకటమైన కంటైనర్









**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 21:-** మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు చౌరస్తా వద్ద శుక్రవారం ఉదయం 11గంటలకు అతివేగంగా అజాగ్రత్తగా కంటైనర్ వాహనాలను ఢీకొని ధ్వంసం కాగా విశ్రాంత సహకార శాఖ అధికారి మరణించారు. మిర్యాలగూడలోని శరణ్య గ్రీన్ హోమ్ కి చెందిన రిటైర్డ్ డివిజనల్ కోపరేటివ్ ఆఫీసర్ పెట్నకోటి భరతయ్య (83) పని నిమిత్తం మిర్యాలగూడలో అద్దంకి - నార్కట్ పల్లి హైవే నందిపహాడ్ బైపాస్ జంక్షన్ వద్ద రోడ్డు దాటుతండగా గుంటూరు వైపు నుండి హైదరాబాద్ వైపు వెళుతున్న ఒక కంటైనర్ నంబర్ ఎంహెచ్ 04 కెఎఫ్ 8358 లారి డ్రైవర్ తన వాహనాన్ని అతి వేగంగా, అతి అజాగ్రత్తగా నడిపి స్కూటినీ ఢీకొట్టగా భరతయ్య అక్కడే రోడ్డుపై పడి తలకు తీవ్ర రక్త గాయాలయి అక్కడే చనిపోయాడు. అదే సమయంలో కంటైనర్ డ్రైవర్ అదే స్పీడ్ లో అక్కడే ఉన్న ఒక ఆటోను, టీ స్టాల్ పక్కన ఆగి ఉన్న రెండు డిసిఎంలను ఢీకొట్టాడు. ఆటోలో ఉన్న డ్రైవర్ ధనుంజయకు స్వల్ప గాయాలయ్యాయి. రెండు డిసిఎంలు ధ్వంసమైనాయి. మృతుడి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కంటైనర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మిర్యాలగూడ టూ టౌన్ టౌన్ ఎస్ఐ బొలిశెట్టి రాంబాబు తెలిపారు.

# మిర్యాలగూడలో తాళం వేసిన ఇంట్లో చోరీ

### సుమారు రూ.3.5లక్షల విలువైన బంగారు ఆభరణాలు అపహరణ

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 21:-** మిర్యాలగూడ పట్టణంలో గురువారం మధ్యాహ్నం పట్టపగలు దొంగతనం జరిగింది. పట్టణంలోని సీతారాంపురం కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు రషీద బేగం రోజు మాదిరిగా గురువారం విధులకు గాను స్కూలుకు వెళ్లారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి బంగారు ఆభరణాలు అపహరించారు. సాయంత్రం ఇంటికి వచ్చిన ఉపాధ్యాయరాలు ఇంటి ప్రధాన తలుపు తాళం పగిలిపోయి ఉండడం, వెనుక నుంచి తలుపు తీసి ఉండడం గుర్తించి లోపలికి వెళ్లి చూడగా అల్మార తాళం పగలగొట్టి అందులో ఉన్న సుమారు మూడున్నర తులాల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు గుర్తించి పోలీసులకు గురువారం రాత్రి సుమారు సమాచారం అందించారు. టూ టౌన్ పోలీసు స్టేషన్ ఎస్ఐ బి.రాంబాబు సంఘటన స్థలానికి గురువారం రాత్రి చేరుకొని పరిసరాలను పరిశీలించారు. నల్గొండ నుంచి వచ్చిన క్లూస్ టీం వేలి ముద్రలను సేకరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ పోలీసు ఇన్స్పెక్టర్ పి.నాగార్జున తెలిపారు.



# నవభూమి
## జిల్లా అనుబంధం
22 ఫిబ్రవరి,2025 శనివారం | పేజీలు:3
www.epaper.navabhoomi.in


### సోషల్ మీడియా గ్రూపుల్లో జిల్లా అధికారులందరూ
# భాగస్వాములు కావాలి

- మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై
- యువతకుఅవగాహన కల్పిస్తున్నాం
- జిల్లా ఎస్పీ పి.జగదీష్
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, ఫిబ్రవరి 21 నవభూమి** సోషల్ మీడియా గ్రూపుల్లో జిల్లా అధికారులందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.ఆదేశించారు.శుక్రవారం ఉదయం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్సిఓఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్,జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తాను మరియు జిల్లా ఎస్పీ నిర్వహిస్తున్న సోషల్ మీడియా గ్రూపులో జిల్లా అధికారులు భాగస్వాములు కావాలన్నారు.అందులోప్రభుత్వ పథకాలు మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు తదితరఅంశాలపై అందిస్తున్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆయాశాఖలకు చెందిన లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ తదితర అనుబంధ శాఖలకు చెందిన రైతులు, విద్య,వైద్య,ఆరోగ్య శాఖలకు సంబంధించిన విద్యార్థినీ, విద్యార్థులు సంక్షేమ శాఖలకు సంబంధించిన లబ్ధిదారులను సోషల్ మీడియా గ్రూప్ ల్లో ఫాలోవర్స్ గా చేర్పించాలన్నారు. ఒక వారం తర్వాత అందుకు సంబంధించిన నివేదికను జిల్లా కలెక్టర్ ,ఎస్పీలకు పంపాలన్నారు. ఇటీవల కాలంలో యువత ఎక్కువగా ఇంస్టాగ్రామ్ లో రీల్స్ చూస్తూ కాలాన్ని గడుపుతున్నారని, అలాంటి వారికి ప్రభుత్వంఅందిస్తున్న ముఖ్య సమాచారాన్ని అందుబాటులో ఉంచడం ద్వారా వారికి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.నాశ ముక్త్ భారత్ అభియాన్ క్రింద అనంతపురంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పూర్తి స్థాయి డి-అడిక్షన్ వార్డుకు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ వార్డుకు సంబంధించి ఖాళీలను భర్తీ చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని జి జి హెచ్ సూపరిండెంట్ కు సూచించారు. వివిధ శాఖలకు చెందిన హాస్టల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం,అక్కడ ఉన్న కెమెరాలు పనిచేసేలాచర్యలు చేపట్టాలని, అందుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని రెండు వారాల్లోపు కలెక్టరేట్ కు మరియు ఎస్పీకి నివేదిక ఇవ్వాలనిఅధికారులకు సూచించారు.వాటికి ఐ.పి.అడ్రస్ ఇచ్చి ఆ ఫీడ్ ను జిల్లా ఎస్పీ మరియు కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ కు పంపించాలన్నారు. ఎన్వైచ్ఎం కార్యక్రమం కింద ఏ తేదీన, ఎక్కడ శిక్షణ ఇచ్చారో కూడా తెలుపాలని డిఎంహెచ్ ఓ కు సూచించారు. జిల్లాలోని యువతకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలను చేపడుతున్న జిల్లాఎస్పీ మరియు పోలీస్ యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై యువతకుఅవగాహన కల్పిస్తున్నాం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జనవరి 17వ తేదీ నుండి ఈరోజు వరకు మూడు కేసులు నమోదు చేశామని, మొత్తం 11 మంది నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి పంపామని, వారినుండి 5.100 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ గంజాయిని వారు మహారాష్ట్ర లోని సోలాపూర్ రైల్వే స్టేషన్ మరియు ఒరిస్సాలోని భువనేశ్వర్ రైల్వే స్టేషన్ వద్ద వుండే గంజాయి విక్రేతలనుండి వారు కొనుగోలు చేసి అనంతపురం, గుంతకల్ ప్రాంతాలలో ప్యాకెట్లుగా మార్చి విక్రయించడం జరుగుతోందన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఇప్పటికే జిల్లాలో 145 అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సైబర్ సురక్ష పై కూడా గత వారంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 1972 పై పోస్టర్లు తయారు చేస్తున్నామని, ఆ నంబర్ కి సమాచార అందించే వారివివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టల్లో కూడాసీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిందిగాఅధికారులకు ఎస్పీ సూచించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, డిటిసి వీర్రాజు, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఐసిడిఎస్ పీడీ శ్రీదేవి, సాంఘిక సంక్షేమ శాఖ జెడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి,జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు,వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్,డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జి హెచ్ సూపరిండెంట్ డా.వెంకటేశ్వరరావు, వైద్య ఆరోగ్యశాఖ, పాలిటెక్నిక్, జేఎన్టీయూ,ఎస్కేయు అధికారులు,ఆర్ ఎం ఆర్టీసీ, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.



### భూముల రీసర్వే వేగవంతంగా పూర్తి చేయడానికి
# చర్యలు తీసుకోవాలి



జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

**బాపట్ల - నవభూమి:**పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన భూముల రీసర్వే వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శుక్రవారం చిన్నగంజాం మండలం మోటుపల్లి గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు క్రింద సర్వే చేపట్టిన గ్రామాల్లో సర్వే పనులు రైతుల సహకారంతో పూర్తి చేయాలని ఆయన చెప్పారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేయబడిన గ్రామాల్లో సర్వే బృందాలు ఏర్పాటు చేసుకొని సర్వే పనులు చేపట్టాలని ఆయన సూచించారు. చిన్నగంజాం మండలం మోటుపల్లి గ్రామంలో 3వేల960 ఎకరాల భూములు ఉన్నాయని వీటన్నిటినీ రీ సర్వే చేపట్టడం జరుగు తుందన్నారు. మోటుపల్లి గ్రామానికి చెందిన పల్లపోలు శ్రీనివాసరావు అనే రైతు భూమిలో చేపట్టిన రీసర్వే పనులను పరిశీలించారు. రీ సర్వే పనులు ఎలా జరుగుతున్నాయనే విషయాల గురించి స్థానిక రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మోటుపల్లి గ్రామంలోని ప్రసిద్ధ చారితాత్మక వీరభద్ర స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. చినగంజాం గ్రామంలోని సాల్ట్ భూములను కలెక్టర్ పరిశీలించారు. చిన్నగంజాం లో సాల్ట్ భూముల్లో పనిచేసే రైతు కూలీలతో ఉప్పు తయారీ గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చినగంజాం ఉప్పు భూముల్లో పనిచేసే మహిళ కూలీ వెల్ల రాణి తాను కూలి పని చేసుకుంటూ గృహాన్ని నిర్మించుకున్నానని ఇంటి కోసం అప్పు తెచ్చినదానికి 3రూపాయల వంతున వడ్డీ కడుతున్నానని తనకు సహాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వం నుండి శ్రీనిధి లేదా ముద్ర లోన్ ఇస్తామని కలెక్టర్ తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ చిన్నగంజాం లోని రామకోటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాదరావు, చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్, చిన్నగంజాం తహసిల్దార్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

